




మహోన్నతురాలు 'జక్కా పార్వతమ్మ'

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



నెల్లూరులో జరిగిన జక్కా పార్వతమ్మ సంస్మరణ సభలో మౌనం పాటిస్తూ నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు కామ్రేడ్ జక్కా వెంకయ్య సతీమణి జక్కా పార్వతమ్మ భర్త అడుగుజాడల్లో నడుస్తూ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాభివృద్ధికి తన వంతు సహకారమందించారని, అటువంటి మహోన్నతురాలిని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరముందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జక్కా పార్వతమ్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిలుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా సంతాప తీర్మానాన్ని సీనియర్ నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు ప్రవేశపెట్టారు. అనంతరం రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం జక్కా పార్వతమ్మ చిత్రపటానికి నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడారు. జక్కా పార్వతమ్మను స్మరించుకోవడం అంటే ఆమె త్యాగం, దాని ఫలితంగా జక్కావెంకన్న జిల్లాలో ఏవిధంగా కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించగలిగారో స్మరించు కోవడమేనన్నారు. జీవితాంతం కమ్యూనిస్టుగా వ్యవహరించాలంటే జీవిత భాగస్వామి సహకారం లేకుండా, వారి తోడ్పాటు లేకుండా అంకిత భావంతో తుది శ్వాస వరకు పనిచేయడం అంటే అంత సలువైన పనికాదన్నారు. అత్యున్నతమైన వ్యక్తిత్వం కలిగిన, ఒక మంచి కమ్యూనిస్టుగా తన జీవితాంతం తోడ్పాటు నందించి నటువంటి మహోన్నతురాలు జక్కా పారతమ్మ అని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమానికి జక్కా వెంకన్న పెద్ద అండ అన్నారు. ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో ఆయన తీసు కున్న నిర్ణయాలను ఏకీభవిస్తూ వెంకన్న అభిప్రా యాలకు పార్వతమ్మ తన వంతు తోడ్పాటు నందిం చారన్నారు. తన కుటుంబ సభ్యులం దరినీ కమ్యూనిస్టు సానుభూతి పరులుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర పోషించించారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాభివృద్ధికి జక్కా వెంకన్న ఎంతో కృషి చేశారని, అయితే ఆ కృషి వెనుక జక్కా పార్వతమ్మ పాత్ర ఎంతో ఉందన్నారు. దామరమడుగు ప్రాంతంలో చేసిన పోరాటాలు, వెంకన్న వేసిన బాటల వెనుక పార్వతమ్మ పాత్ర ఎక్కువగా ఉందన్నారు. యల్లాయపాళెం ప్రాంతంలో జరిగిన భూ పోరాట సమయంలో పోలీసు కాల్పులు జరిగాయని, ఆ ఘటనలో గాలి తిరుపాల్ మృతి చెందడం, మహిళకు చేయి పోవడం, వారందరికీ భూములు వచ్చేందుకు వెంకన్న పోరాటం చేసినప్పటికీ వెనుక పార్వతమ్మ పాత్ర ఎంతో ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత జక్కా వెంకయ్య సతీమణి జక్కా పార్వతమ్మను ప్రతి ఒక్కరు ఎంతో ఆప్యాయంగా పార్వతక్కా అని పిలుచుకుంటుండేవారన్నారు. జక్కా వెంకన్న చేసే ప్రతి ఉద్యమానికి వెన్నంటి ఉండి పూర్తి సహాయసహకారాలందించిన మహోన్నతురాలు జక్కా పార్వతమ్మ అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్రా రాజగోపాల్, పి.శ్రీరాములు మాట్లాడుతూ ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలవడమే కాకుండా ఊపిరి నింపిన గొప్ప అభ్యుదయభావాలు కలిగిన మహిళ అన్నారు. ఆస్తులను సైతం పార్టీ అభివృద్ధికి ఖర్చు చేసేందుకు నిర్ణయం తీసుకోని కమ్యూనిస్టు ఉద్యమానికి తన వంతు తోడ్పాటునందించారన్నారు. అటువంటి వారి ఆశయ సాధన కోసం వారి చూపిన బాటలో పయనించేందుకు నేటి తరం కృషి చేసిన నాడే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు, జొన్నలగడ్డ వెంకమరాజు, పి.శ్రీరాములు, డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ బి.రాజేశ్వరరావు, జక్కా వెంకయ్య అల్లుడు డాక్టర్ సుధాకర్‌రెడ్డి, కుమార్తెలు శాంతమ్మ, శారదమ్మ, కోడలు జక్కా శేషమ్మ, జిల్లా సెక్రటేరియేట్ సభ్యులు, కె.అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు, తాళ్ళూరి గోపాల్, సీనియర్ నాయకులు చంద్రా రాజగోపాల్, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు జయరామిరెడ్డి, భోగేశ్వరరావు పాల్గొన్నారు.



సభకు హాజరైన సిపిఎం శ్రేణులు



దామరమడుగులో జరిగిన సంస్మరణ సభలో పార్వతమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్

చెరువులో పడవ బోల్తా

ఆరుగురు గల్లంతు

ప్రజాశక్తి-పొదలకూరు

మండలంలోని తోడేరు గ్రామ చెరువులో ఆదివారం సాయంత్రం పడవ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు గల్లంతు కాగా, నలుగురు ఒడ్డుకు చేరుకున్నారు. గ్రామస్తుల వివరాల మేరకు ఆదివారం కావడంతో తోడేరుకు చెందిన యువకులు, విద్యార్థులు మొత్తం పది మంది కలిసి సాయంత్రం గ్రామ సమీపంలో ఉన్న చెరువులోకి సరదాగా బోటు షికారుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వారు ప్రయాణిస్తున్న పడవ తిరగబడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న పది మంది నీటిలో పడ్డారు. వారిలో నలుగురు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. మరో ఆరుగురు గల్లంతయ్యారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఒడ్డుకు చేరుకున్నవారిలో ఒంటేరు మహేష్, ఒంటేరు మహేంద్ర, ఏనుగు విష్ణువర్ధన్, అట్ల కిరణ్ ఉన్నారు. గల్లంతైన వారిలో చల్లా ప్రశాంత్ (29) మున్నూరు కళ్యాణ్ (27) బట్ట రఘు (23), పాలి సురేంద్ర (19), యత్తం బాలాజీ (21) అల్లి శ్రీనాథ్ (17) ఉన్నారు. వీరి ఆచూకీ కోసం పోలీసులు గజ ఈతగాళ్లు తీసుకొచ్చి గాలిస్తున్నారు.

స్క్వాడ్ బృందాలు ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో మార్చి 13న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం నగదు, మద్యం తరలింపు, ఇతర వస్తువుల పంపిణీ పై పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలను (ఎఫ్ ఎస్ టి) ఏర్పాటు చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి కె వి ఎన్ చక్రధర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు డివిజన్ల వారీగా ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలను నియమించారు. ఈ బందాలు జిల్లాలో ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రలోభాలకు గురి చేయకుండా నిరంతరం పర్యవేక్షిస్తుంటాయి.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ట్రాఫిక్ రూల్స్ అందరికీ ఒకటేనని అంతర్జాతీయ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు వేమూల హజరత్తయ్య పేర్కొన్నారు. వీపీఆర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు ఆదిత్యనగర్ లోని ఆదిత్య డిగ్రీ కాలేజ్ నందు 'ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు' నిర్వహించారు. నిర్లక్ష్య ధోరణిని వదిలి ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. శ్రీరామయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్వపాటి శ్రీరామరాజు మాట్లాడారు. వీపీఆర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు, గౌరవాధ్యక్షులు టి.వెంకటేశ్వర్లు, కవి ఇసనాక దయాకర్ రెడ్డి, అలహరి వెంకటేష్ పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల విజయం కోరుతూ

విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు : శాసనమండలికి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులను గెలుపును ఆకాంక్షిస్తూ నగరంలో ప్రచారం ఊపందుకుంది. ఆదివారం రూరల్ నియోజకవర్గ పరిధి లోని 25 వ డివిజన్ బుజబుజ నెల్లూరు ప్రాంతంలో పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డికి, టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి పోక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ యు శ్రీనివాసులు, ఎస్.కెనాగూరు, ఎస్ కె భాష తదితరులు పాల్గొన్నారు. సౌత్‌మోపూరు గ్రామంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సిపిఎం రూరల్ కమిటీ నాయకులు ప్రచారం చేశారు. సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, మండల నాయకులు జాన లక్ష్మీ ప్రసాదు, బాలు ఆదిశేషయ్య, అచ్చి అనంతయ్య ,రామా బత్తిన శంకరయ్య పేరత్తూరు నాగరాజు, మన్నవరం కిష్టయ్య, బట్ట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. 30వ డివిజన్ పరిధిలోని కొత్తూరు -రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో ప్రచారం చేశారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కండె కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు రోసి రెడ్డి, చెన్నారావు, మురళి శంకర్, సుధాకర్ రావు ,సుబ్బమ్మ, వాణి తదితరులు పాల్గొన్నారు. 31వ డివిజన్ పరిధిలోని రామకోటయ్య నగర్, అరుంధతి వాడ ఏరియాల్లో సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 11వ డివిజన్‌లోనూ ప్రచారం చేశారు.

వలేటివారిపాలెం :మండలంలోని పోకూరులో అంబేద్కర్ నగర్‌లో ఆదివారం పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోరుతూ యుటిఎఫ్, సిఐటియు, కెవిపిఎస్ నాయకులు ఓటర్లను కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, పొక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జివిబి కుమార్, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చలంచర్ల శ్రీనివాసులు, నాయకులు కొత్తపల్లి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా నేతలుగుండ్లపల్లి మాధవమూర్తి, అంగన్ వాడీ కార్యకర్త సుజాత పాల్గొన్నారు.



నెల్లూరులో...

ఉలవపాడు : ఉలవపాడు మండలంలోని కొల్లూరుపాడు గ్రామంలో పిడిఎఫ్ అభ్యర్థుల తరుపున యుటిఎఫ్, సిఐటియు నాయకులు ఓటర్లను కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర్లురెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జివిబి కుమార్, యుటిఎఫ్ జిల్లా ఆడి కమిటీ సభ్యులు ఎ.గోపాల్ రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు జి. నాగేంద్ర రావు, నాయకులు బి కోటేశ్వరరావు, రాయపాటి భాస్కరరావు, కత్తి రమేష్ నాయకులు, మీర్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ మెహర్ అలీ పాల్గొన్నారు.



వలేటివారిపాలెం మండలంలో...

గుడ్లూరు : మార్చి 13న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ పట్ట భద్రులు అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి బాబు రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల సిపిఎం కార్యదర్శి కె వెంకయ్య సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యకర్తలు గుడ్లూరు మండలం కొత్తపేటలో ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. సమస్యలపై ప్రశ్నించే వారికే ఓటు వేసి గెలిపించాలని కె వెంకయ్య విజ్ఞప్తి చేశారు. కొత్తపేటలోని ఎస్సీ కాలనీ కొమ్ములపాలెం గ్రామంలో ప్రచారం చేశారు.



కందుకూరులో...



ప్రచారం చేస్తున్న యుటిఎఫ్ నేతలు

అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రాజకీయ గొడవల నేపథ్యంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ ఉపయోగిస్తూ ఆ చట్టం ప్రాముఖ్యతను దెబ్బతీయడం సరికాదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఆదివారం అయన తోటపల్లి గూడూరు మండలం లో పర్యటించారు. ఇస్కపాలెం గ్రామంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజకీయ కక్ష సాధింపుల కోసం అట్రాసిటీ చట్టాన్ని ఉపయోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థులను జైళ్లకు పంపిందుకు ఎస్‌సి, ఎస్‌టి చట్టాన్ని వాడుకొంటున్నారని అయన ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులు, దళిత, గిరిజన సంఘాల ప్రతినిధులు ఈ చట్టం చొరవ తీసుకొని ఈ చట్టం దుర్వినియోగం కాకుండా పక్కాగా అమలు అయ్యేలా పోరాడాలని మల్లి పిలుపునిచ్చారు. దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అక్రమ కేసులు ఎత్తివేయాలి : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గంలోని టిడిపి నాయకులపై ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్ ఆరోపించారు. ఆదివారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రూరల్ ఎంఎల్ఎ శ్రీధర్ రెడ్డి అక్రమ కేసు పెట్టిన వారిలో ఎవరు క్రిమినల్ యాక్టివిటీస్, గ్రూపు తగాదాలకు సంబంధం ఉన్నవారు లేరన్నారు. ఎటువంటి సంబంధం లేని ఐదుగురిపై కేసు నమోదు చేయించారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నో హై డ్రామాలు సష్టించి ఏకగ్రీవం చేసిన 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ మీడియా ముందు నిజాలు బయటపెట్టారని, అమాయకులపై అక్రమ కేసు పెట్టారన్నారు. మాజీ కార్పొరేటర్ పెంచల్ నాయుడు, నెల్లూరు పార్లమెంటు టిడిపి మైనారిటీ ఉపాధ్యక్షులు అల్లాబక్షు, లు మాజీ కార్పొరేటర్ దొడ్డపునేని రాజా నాయుడు, టిడిపి మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కష్ణ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు..

కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో మార్చి 13వ తేదీన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి , నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ (ఎంసిఎంసి) కమిటీని ఏర్పాటు చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి కె వి ఎన్ చక్రధర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తో పాటు ప్రాంతీయ ఇంటర్మీడియట్ తనిఖీ అధికారి వరప్రసాద్ నోడల్ అధికారిగా, దూరదర్శన్ కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, పలువురు జర్నలిస్టులు సభ్యులుగా ఉంటారు.

'శ్రీ విద్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక శ్రీవిద్య హైస్కూల్లో చదువుతున్న పి కరిజ్మా సుల్తానా జిల్లాస్థాయి వేదిక ఆధ్వర్యంలో జరిగిన మ్యాథ్స్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించింది. శ్రీవిద్య హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి ఖరీజ్మా సుల్తానా జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. కరిజ్మా సుల్తానాను పాఠశాల కరస్పాండెంట్ సంగ రమణయ్య అభినందించారు. ఏడవ తరగతి



విద్యార్థిని పి సాయి తరణ్ ద్వితీయ బహుమతి, అశ్విత్ ,విద్యుల్లత తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. వారందరిని రమణయ్య ప్రత్యేకంగా అభినందించారు.

గ్రామ జాతరను అడ్డుకోవడం సరికాదు..

ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

అధికార బలం ఉందన్న గర్వంతో గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి జాతరను ఒక పథకం ప్రకారం అడ్డుకోవడం సరికాదని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దేవాలయ శాఖ అధికారులను ప్రశ్నించారు. ముందుగా ప్రకటించిన విధంగా ఆదివారం ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి జాతర జరిపేందుకు మూగ చాటింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆలయానికి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దంపతులు విచ్చేశారు. గ్రామ జాతర ప్రారంభోత్సవానికి ముందుగా నిర్వహించే మూగ చాటింపునకు వచ్చిన వ్యక్తికి కార్యక్రమం రద్దు అయిందని, వెళ్లిపోవాలని దేవాదాయ శాఖ అధికారులు ఆదేశాలు ఆదేశించారు. అంతలో ఆలయానికి విచ్చేసిన కోటంరెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకొని అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపి ఆదాల, ఆనం విజయకుమార్ రెడ్డి ఒత్తిడితోనే ఆలయ అధికారులు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారన్నారు. జాతర జరగడం సింహపురి వాసులకు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.కేవలం తనపై కోపంతో గ్రామ జాతరను అడ్డుకోవాలని భావించడం సరికాదన్నారు. రాజకీయాలకు దైవ కార్యక్రమాలను ముడిపెట్టి భక్తులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు న్యాయమో ప్రజలు ఆలోచించాలన్నారు. విధిలేని పరిస్థితుల్లో అధికార బలానికి తొలొగ్గి తాను వెను తిరుగుతున్నామన్నారు. భవిష్యత్తులో తప్పకుండా జాతర రెండు తెలుగు రాష్ట్రాల్లో గర్వంగా చెప్పుకునే విధంగా నిర్వహించి తీరుతామన్నారు. రూరల్ ఎంఎల్ఎ అభిమానులు, పలువురు కార్పోరేటర్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి : వైసిపి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత గృహ సారథులపై ఉందని మండల వైసిపి నాయకులు చెప్పారు. మండలంలోని నేకునాంపురం గ్రామంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంపై గృహసారథులకు ఆదివారం అవగాహన కల్పించారు. జెసిఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి, ఇంటూరి హరిబాబు, నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అనుమోలు వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న విషయాన్ని గుర్తు చేశారు. వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ బొమ్మల మాలకొండయ్య, నాయకులు కొల్లూరి గోవిందయ్య, మద్దాళి రామారావు, కంచర్ల బాలాజీ, తోకల నరశింగరావు, బచ్చు మాల్యాద్రి, కొల్లూరి శ్రీను, కె నరసయ్య, కె వెంకయ్య ఉన్నారు.

ఉలవపాడు :వీరేపల్లి సచివాలయం పరిధిలో మా నమ్మకం నీవే జగన్ అనే కార్యక్రమం ఉలవపాడు మండలం జేసిఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గహసారథుల ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. వెలిచెర్ల ధనకోటి మాట్లాడారు. జేసిఎస్ కన్వీనర్, వెలిచర్ల ధనకోటి పంచాయతీ సర్పంచ్, సచివాలయ కన్వీనర్లు నన్నం పోతురాజు, పొట్టెల మాల్యాద్రి, కాకర్లపూడి వెంకట్రావమ్మ, వైఎస్‌ఆర్సిపి నాయకులు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. రామాయపట్నం సచివాలయం పరిధిలో ఉలవపాడు మండలం జేసిఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గహసారథుల అవగాహన సదస్సు ఆదివారం జరిగింది. వెలిచెర్ల ధనకోటి మాట్లాడారు. గ్రామ సర్పంచి గోవిండ్, ఎంపీటీసీ శ్రీహరి, సచివాలయ కన్వీనర్లు మాధవ, వెంకటేశ్వర్లు, మహిళా కన్వీనర్ సీతా పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కందుకూరు : మా నమ్మకం నీవే జగనన్న గహసారథులు అవగాహనా కార్యక్రమం నల్లమల్లివారితోట సచివాలయంలో బ్రాహ్మణ బజారు దగ్గర ఆదివారం జరిగింది. సచివాలయం కన్వీనర్ చనమాల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.కందుకూరు పట్టణ జెసిఎస్ కో–ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ గహసారథులను నియమించడం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక కొత్త వ్యవస్థకు పునాది వేసారన్నారు. రాష్ట్ర యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్. రఫీ, జనార్ధనస్వామి దేవస్థానం చైర్మన్ రావులకోల్లు బ్రహ్మానందం, మీడియా ప్రతినిధి దాసరి మాల్యాద్రి,మాజీ కౌన్సిలర్ గేరామనోహర్, పార్టీ నాయకులు చనమాల శ్రీధర్, చీమకుర్తి కష్ణా రెడ్డి, పందికోటేశ్వరరావు, కన్వీనర్లు చీమకుర్తి నాగమణి, కందుకూరి శ్రీనివాస దీక్షితులు, బూత్ కన్వీనర్ కట్టా శరత్ సచివాలయం గహసారధులు ఉన్నారు.



వలేటివారిపాలెంలో..

పశువైద్యశాలలో సమస్యలు

'మరుగుదొడ్లు' లేని వైనం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు ప్రధాన సెంటరులో ఉన్న పశు వైద్యశాలలో సమస్యలు తిష్టవేశాయి. పశు వైద్యశాల ఆవరణ అంతా చెత్తాచెదారాలతో నిండిపోయింది. కంపచెట్లు మొలిచాయి. ఇక్కడ మహిళా పశువైద్యురాలితో పాటు సహాయ కురాలిగా మరో మహిళ విధులు నిర్వహిస్తున్నారు. వారు కనీస అవసరాలు తీర్చుకునేందుకు 'మరుగుదొడ్లు' సైతం లేవు. నీటి సౌకర్యం లేదు. దీంతో వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడ విధులు నిర్వహించడం కష్టతరంగా మారుతోంది. పశువైద్యశాలను నిర్మించి ఏళ్లు గడస్తున్నా ఇప్పటివరకు మరుగుదొడ్లు నిర్మించకపోవడం ఆశ్చర్యంగా ఉంది.దీంతో ఉద్యోగులతో పాటు వివిధ సమావేశాల నిర్వహణ సమయంలో ఇక్కడకు వచ్చే మహిళా పశు పోషకులు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఇది ఎవరికీ చెప్పుకోలేని సమస్య. పశువైద్యశాల భవనం సైతం వర్షం వస్తే కార్యాలయం మొత్తం తడిచిపోతుంది. పక్కనే ఉన్న భవనం సైతం శిథిలమైంది. మరో వైపున ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబం ధించిన సబ్‌సెంటరు సైతం శిథిలమైంది. ఆ శిథిల భవనాలను తొలగించాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు. విషపురుగుల సంచారం ఎక్కువగానే ఉంటుంది. ఉద్యోగులు ఇక్కడ విధులు నిర్వహిం చాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరుతో ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు ఉండాలని, చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ప్రచారం నిర్వహించింది. ఆచరణలో ఫలితాలు కనిపించడంలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మహిళా ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకొని, తక్షణమే మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. వైద్యశాల ఆవరణ అంతా శుభ్రం చేయించడంతో పాటు, శిథిల భవనాలను తొలగించాలి.



పశువైద్య శాల ..

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి -ఉలవపాడు :తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని కోరుతూ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఉలవపాడు మండల కేంద్రంలో పార్టీ నూతన కార్యాలయ భవనాన్ని ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలపై అన్ని గ్రామాల పార్టీ నేతలతో ఆయన సమావేశమై చర్చించారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అంచుపోగు వాసు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, అమ్మనబ్రోలు మాధవ, ఓగుబోయిన యానాది ఉన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి...

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని బద్దిపూడిలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆదివారం టిడిపి నాయకులు నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఎస్‌సి కాలనీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పలువురు పట్టభద్రులను నాగేశ్వరరావు కలిసి ఓట్లు అభ్యర్థించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి జాన్ వెస్లీ, స్థానిక నాయకులు చేజర్ల వెంకట్రామిరెడ్డి, దమ్ము రవికుమార్, నలతోటి వెంకటేశ్వర్లు, ఆదెయ్య, పార్టీ నాయకులు గణపతిరాజు చలపతిరావు, తాడితోటి చక్రవర్తి, కాకర్లపూడి వెంకటరామరాజు, చక్రవర్తులు విజయ కుమార్, చింతల సింగయ్య, అంచుపోగు వాసు, మార్టూరి కోటేశ్వరరావు, అమ్మనబ్రోలు మాధవరావు ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణలో ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. భక్తులు తమ వంతు విరాళాలు అందజేస్తు న్నారు. అమ్మవారి పాదాల చెంత ఉంటే సువర్ణ యంత్రానికి నల్లమోతు వెంకట మురళీకష్ణ భార్య భారతి, కుమారుడు శబరీనాథ్ కోడలు చైతన్య కలసి ఒక గ్రాము బంగారానికి రూ.5821లు విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. నిర్మాణ కమిటీ సభ్యులు కొండూరి వసంతరావు, మాల కొండయ్య పాల్గొన్నారు.

'పెన్నా'లో మహిళ మృతదేహం

ప్రజాశక్తి-నెల్లూరు :పెన్నా బ్యారేజీ నీటిలో గుర్తు తెలియని మహిళా మృతదేహం తేలియాడుతుండటాన్ని ప్రజలు గుర్తించారు. ఆదివారం సాయంత్రం ఈ సమాచారాన్ని సంతపేట పోలీసుల దృష్టికి రావడంతో హడావుడిగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. పెన్నా బ్యారేజి నీటి నుంచి మహిళా మృత దేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. అనంతరం మృతి చెందిన మహిళకు సంబంధించిన పూర్తి వివరాల సేకరణలో పోలీసులు నిమగ్నమైయ్యారు. మహిళ ఆత్మహత్యకు పాల్పడిందా.. లేక ఎవరైనా చంపివేసి నీటిలో పడవేశారా అన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గుడ్లూరు :ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో వాహన శోధకుడు కొమరగిరి శ్రీరాములు (35) దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని చిన్నలాటరపీ–నరసాపురం మధ్యలో ఆదివారం చోటు చేసుకుంది. కావలి మండలం జమ్మలపాలెంకు చెందిన కొమరగిరి శ్రీరాములు చిన్నలాటరపీలో ఉన్న బంధువులను కలుసుకునేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో బైక్ అదుపుతప్పి పోల్తాపడడంతో వాహన శోధకుడు తల రోడ్డుకు గుద్దుకొని తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన అర్థరాత్రి సమయంలో జరిగి ఉండడంతో ఎవరు గమనించలేదు. ఆదివారం తెల్లవారు జామున కొందరు గమనించి సమాచారం తెలియజేయడంతో చిన్నలా టరపీలో ఉన్న వారి బంధువులు మతుడుని గుర్తించారు. గుడ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంచినీటి కోసం నిరీక్షణ

- 'గడపగడప'లో ఎంఎల్ఎ ఆదేశం శూన్యం
- కార్యదర్శి నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

ప్రజాశక్తి-వరికుంటపాడు

నియోజకవర్గం క్లోరైడ్ ప్రభావిత ప్రాంతం అందువల్ల మంచినీటి శుద్ధి కేంద్రం ఈ ప్రాంత ప్రజలకు చాలా అవసరం. కానీ ఈ గ్రామంలో మంచినీటి శుద్ధి కేంద్రం రిపేరు రావడంతో పంచాయతీలో సుమారు రూ.12 లక్షలు నిధులు ఉండి స్థానిక సర్పంచ్, వార్డు మెంబర్లు, ఉపసర్పంచ్ వాటర్ ప్లాంట్ రిపేరుకు పంచాయతీ తీర్మానం ఆమోదం ఇవ్వకపోవడంతో రిపేర్ చేయలేని దుస్థితి నెలకొంది. ఈ మేరకు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా పట్టించుకొనే వారులేక ఇబ్బందులు పడుతున్నారు. వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్ల గ్రామపంచాయతీలో కేంద్ర ప్రభుత్వం నీతిఅయోగ్ ద్వారా మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయగా ఈ శుద్ధి కేంద్రం గత ఆరు నెలలుగా మూతబడి దర్శనమిస్తుండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ వాటర్ ప్లాంట్‌తో ప్రజలకు రూ.2లకే 20 లీటర్ మంచినీళ్లు దొరికే అవకాశం ఉన్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఈ వాటర్‌ప్లాంట్ మరమ్మతులు పట్టించుకోవడం లేదంటూ గడపగడప కార్యక్రమంలో ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి గ్రామస్తులు విన్నవించగా వెంటనే సంబంధిత అధికారులకు త్వరగా రిపేర్ చేయాలని ఆదేశించారు. అయినా నేటికీ ఫలితం శూన్యమని ఆవేదన చెందుతూ పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతుకు గురైన నీటి శుద్ధి కేంద్రాన్ని వాడుకులోనికి తెచ్చి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. వస్తున్నది వేసవికాలం కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమ పంచాయతీలో ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రిపేర్ చేయించి, ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.


మరమ్మతుకు గురైన నీటిశుద్ధికేంద్రం

పంచాయతీ కార్యదర్శిని వెంకటకృష్ణ వివరణ కోరగా.. స్థానిక వార్డు మెంబర్లు రిపేరు చేయడానికి పంచాయతీ తీర్మానం ఆమోదించడానికి వార్డు మెంబర్లు సహకరించడం లేదని తెలిపారు. అందువల్ల రిపేరు పని ఆగిందన్నారు.

గ్రామస్తులు మన్నేపల్లి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ సమస్య సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా కూడా పరిష్కారం దిశగా అడుగులు వేయలేదన్నారు. సుమారు ఆరేడు మాసాల నుంచి నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపాడు.



గ్రామస్తుడు గుంటగాని నరసింహారావు మాట్లాడుతూ నీటి ఎద్దడి విషయం అధికారులకు తెలిపిన కూడా స్పందించలేదని ఆయన అన్నారు. ముందు ముందు రాబోయే వేసవికాలంలో గృహ అవసరాలకు పశుపక్షాదులకు నీటి అవసరాలు ఎక్కువగా ఉంటాయని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు.





బిట్రగుంట ఎస్ఐ సస్పెన్షన్

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చిన్న బలరామయ్యపై సస్పెన్షన్ వేటు పడింది. ఆ మేరకు జిల్లా ఎస్‌పి విజయరావు శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రౌడీషీటర్లు, సస్పెక్టెడ్‌లపై నిఘా లేకపోవడం, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఇటీవల కడనూతలలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ర్యాగింగ్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపారు. ఆ క్రమంలోనే ఈ చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉండటంతో ఎవరికీ స్టేషన్ ఎస్సైగా పోస్టింగ్ ఇవ్వలేదు. కావలి ఒకటో పట్టణ ఎస్సై పి.ఆదిలక్ష్మికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.



'సేవియర్స్' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ, పరిసర ప్రాంతాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కావలి టౌన్ లెవెల్ క్విజ్ కాంపిటీషన్ రెడ్‌క్రాస్ భవనంలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కావలి వ్యాప్తంగా 17 స్కూళ్ల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి డిఎస్‌పి వెంకటరమణ, ప్రముఖ హిందీ పండిట్ కళ్యాణి హాజరయ్యారు. విజేతలకు బహుమతులు, ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను డిఎస్‌పి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణస్థాయి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించిన సేవియర్స్ సభ్యులకు, విజేతలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సేవియర్స్ సభ్యులు మాధురి, కీర్తి, దీపిక, నవ్య, మాన్య జాహ్నవి, స్వాతి, బిల్లాని, మవ్వ హర్ష, వినీల్, రమణ్, శ్రీను, కౌశిక్, భార్గవ్, నాగేంద్ర, పవన్ సాయి, రాజేష్, సంతోష్, నవీన్, తరుణ్, కౌషిక్, సుజిత్, పవన్ కుమార్, షణ్ముఖ, మనీష్, ఉమాన్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆర్యవైశ్య ప్రధాన వీధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తమ లయన్స్ క్లబ్ పూర్వగవర్నర్ అయ్యా రవికుమార్ మాతృమూర్తి నెల్లూరులోని న్యూ రాజ్యలక్ష్మి వస్త్ర దుకాణాల యజమానురాలైన అయ్యా సరోజమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి సూచనలతో పట్టణంలోని ప్రధాన వీధిలోని పాత హాల్ సెంటర్ సమీపంలో లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెంటా శ్రీనివాసులు, సెక్రటరీ ఓమ్మిని.శ్రీనివాసరావు, ట్రెజరర్ దొర్నాదుల.శ్రీనివాసులు, ఆత్మకూరు లయన్స్ క్లబ్ ఇతర సభ్యులు, ఇతర పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



గురువులకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

10 తరగతి 1994 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక ఆల్ ఫైన్ ఫంక్షన్ హాల్లో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. ముందుగా పదవ తరగతి చదివిన కళాశాలను గదులను కూర్చున్న బెంచీలను ఆడుకున్న గ్రౌండ్ క్రీడాప్రదేశాలను దేవాలయంలోని గడిపిన వారి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం అల్పాహారం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పూర్వ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ప్రస్తుత ఉన్న రంగాలలో చేస్తున్న పనులను ఒకరినొకరు తెలుసుకొని ఆనాటి గురువుల బోధన ఈనాటి అత్యున్నత స్థానాలకు చేర్చాలని కొనియాడారు. ముఖ్యంగా 1994లో చదివిన 130 మంది విద్యార్థుల్లో నేటి హాజరైన విద్యార్థులు తోటి స్నేహితులు ఆర్థిక ఇబ్బందులు పిల్లల చదువుల రీత్యా అందరి ఐక్యతతో వచ్చే ఏడాదిలో అలాంటి వారిని గుర్తించి ఆదుకొని వారి కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు భరోసా నిలబడాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.



వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

బైక్‌పై ట్రిబుల్ రైడింగ్ చేస్తున్న వాళ్లపై కొవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ప్రత్యేక నిఘా ఉంచి వాళ్లపై కేసులు నమోదు చేశారు. ఆదివారం మండలంలోని గంగపట్నం సింగిల్ రోడ్డు వద్ద కొవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఇందుకూరుపేట ఎస్ఐ వాసు, సిబ్బంది కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మీడియాతో మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా చూడడం తమ బాధ్యత అన్నారు. ముఖ్యంగా ట్రిబుల్ రైడింగ్ చేస్తున్న యువతపై, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కొన్ని వాహనాలను సీజ్ చేసి వాహన దారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే ట్రిబుల్ రైడ్ చేస్తున్న వాహనదారులకు, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాళ్లకి, వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ నడుపుకోవాలని హితవు పలికారు.



10వ తరగతి విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ర్యాంకులతో పాస్ కావాలని జిల్లా బిసి సంక్షేమ శాఖ, సాధికారత అధికారి వై.వెంకటయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆత్మకూరు డివిజన్ స్థాయి బిసి వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి వై.వెంకటయ్య మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు భయపడకుండా, ఆందోళన చెందకుండా ఉండేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే విద్యార్థులకు ప్రేరణ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై అవగాహన కల్పించేందుకు వివరించారు. ఆత్మకూరు బిసి సహాయ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు రానున్న పరీక్షల్లో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు వెలిశెట్టి నారాయణ, తెలుగు వ్యక్తిత్వ నిపుణులు ఎం.ప్రసాద్, వెంకటరెడ్డి సురేష్ ఆర్ వెంకటేశ్వర్లు రెడ్డి, వార్డెన్లు ఉన్నారు.

గంగమ్మ జాతర ప్రారంభం

ప్రజాశక్తి-సంగం

పెన్నానది ఒడ్డున వెలసియున్న శ్రీ పాలేటి గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ జాతర మహోత్సవం కొమ్ములోళ్ల వాయిద్యాలు, తప్పెట్లు తాళాలతో ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. ఆదాయుల ఆచారం ప్రకారం పుట్ట బంగారం తెచ్చేందుకు పుట్ట వద్దకు ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పసుపు కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కంచర్ల శ్రీహరి నాయుడు దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.


నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-జలదంకి

మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు సూచనల మేరకు మండలంలోని లింగరాజు అగ్రహారం పంచాయతీలో టిడిపి నేతలు ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల నాయకులు ఇంటింటికీ తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏమి కొనేటట్టు, తినేటట్టు లేవన్నారు. జగన్ పాలనలో ప్రజలకు భద్రత లేదన్నారు. నిత్యావస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్ర రెడ్డి, కొరపాటి రామారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు మందపల్లి మాల్యాద్రి, గుర్రం ప్రవీణ్, ఉదయగిరి నియోజకవర్గ ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరు సుధీర్ బాబు, జలదంకి మండల ఎస్‌సిసెల్ అధ్యక్షులు ఏగూరి రఘు, మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు, మదన్, శెట్టిపల్లి బాలకోటయ్య, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జి పాల్గొన్నారు.

28న సభ్యత్వం ముగింపు

ప్రజాశక్తి-కలిగిరి

ఫిబ్రవరి 10వ తేదీన జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం 28వ తేదీ మంగళవారంతో ముగిస్తుందని మండల ఇన్‌ఛార్జి కృష్ణంశెట్టి దిలీప్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. కావున జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు ఈ సభ్యత్వ కార్యక్రమం నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సభ్యత్వం చేయించుకున్న వారికి ఆపదలో జనసేన పార్టీ ఆదుకుంటుందని సభ్యత్వం నమోదు చేయించుకున్న వ్యక్తికి మరణం సంభవిస్తే ఆ కుటుంబానికి భరోసా నింపడానికి జనసేన పార్టీ రూ.5 లక్షలు కుటుంబానికి అందజేస్తుందని అదేవిధంగా ఆపద సమయంలో మెడికల్ ఎమర్జెన్సీ కింద హాస్పటల్ పాలైన వారికి రూ.50 వేలు పార్టీ తరఫున అందజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



బిసి హాస్టల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని బిసి వెల్ఫేర్ బాలికల, బాలుర బిసి హాస్టళ్లను ఆ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుర హాస్టల్ విద్యార్థులు చేసిన ఫిర్యాదుపై స్పందిస్తూ సిబ్బందిపై హాస్టల్ నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలంటూ మండిపడ్డారు. హాస్టల్లో ఉండే విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని వారి ఆహార ఏర్పాట్ల విషయంలో ఎటువంటి లోటుపాట్లు జరగకూడదని అటువంటి ఇబ్బంది కలిగిస్తే తగు చర్యలు తీసుకుంటామని సిబ్బందిని మందలించారు. వీరివెంట బిసి హాస్టల్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ అధికారిణి ఎం.శ్రీదేవి, ఇతర సిబ్బంది ఉన్నారు.

సైన్స్ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కావలి

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 28న జరుగనున్న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని జెవివి పట్టణ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, డాక్టర్ బి.రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో ప్రెస్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంలో గతవారం రోజులుగా సైన్స్ వారోత్సవాలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఇందులో వ్యాసరచన, వక్తృత్వం, నృత్యాలు, పాటలు, చిత్రలేఖనం, క్విజ్ తదితర పోటీలను నిర్వహించామన్నారు. అన్ని అంశాలలో 30 స్కూల్స్ నుండి 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 28వ తేదీన జరిగే 7వ అంశమైన వైజ్ఞానిక ప్రదర్శన, విద్యార్థులు సైంటిఫిక్ విచిత్ర వేషధారణ ప్రదర్శనలు అత్యంత వైభవంగా నిర్వహించి, అదే రోజు సాయంత్రం 4 గంటలకు జరిగే సమావేశంలో విజేతలకు మెమెంటోస్, సర్టిఫికెట్స్, జెవివి పుస్తకాలు బహుమతి ప్రదానం చేస్తామని తెలియజేశారు. కావలి పట్టణంలో జన విజ్ఞాన వేదిక గతవైభవాన్ని పునర్నిర్మించ దలచి, ఈ సైన్స్ వారోత్సవాలు జరుగుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. పట్టణంలోని స్కూలు యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు, కావలి పట్టణ జనవిజ్ఞానవేదికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జె.వి.వి. ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28వ తేదీన సాయంత్రం 4 గంటలకు రెడ్‌క్రాస్ భవనంలో జరిగే జాతీయ సైన్స్ దినోత్సవానికి అందరూ ఆహ్వానితులని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాపిశెట్టి.జానకిరామ్, కందికట్టు. నారాయణ, సహాయ కార్యదర్శులు ఖాదర్‌బాషా, జి.కళ్యాణి, కార్యవర్గ సభ్యులు హరీశ్చంద్రారెడ్డి, రఫీ, కె.జాన్, విశ్రాంత ఎం.ఇ.ఒ. కల్లయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెవివి నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వివిధ ప్రజా సంఘాలు బలపరుస్తున్న పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబు రెడ్డిలను మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు వైస్ చైర్మన్ షేక్ సంధాని, ఆళ్ల హజరత్తయ్య ఆదివారం ఎన్నికల ప్రచారం జ్యోతి నగర్ ప్రాంతంలో ఓటర్లను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలు చేస్తున్న వారిని గెలిపించాలని కోరారు. 2007 నుండి వరుసగా పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులు గెలుస్తూ వస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేస్తుందని విశాఖ స్టీల్ ప్లాంట్ పురం రైల్వే జోన్ జగనన్న పెట్టింది ప్రత్యేక హోదా ఊసే లేదని అమరావతికి అన్యాయం చేశారని విమర్శించారు. ఇలా రాష్ట్రం ఇబ్బందులను ఎదుర్కొంటుందని పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తే ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తారని ఓటర్లకు విన్నవించుకున్నారు.



ప్రజాశక్తి-నెల్లూరు : తూర్పు రాయసీమ ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారాన్ని 31వ డివిజన్‌లోని అరుంధతీయ వాడలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులుగా ఉన్న గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థిగా వెంకటేశ్వర రెడ్డి, టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబు రెడ్డిలను మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నాగేశ్వరరావు, సుధా, తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు రూరల్‌లోని 25వ డివిజన్ బుజబుజ నెల్లూరులో పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండా ప్రసాద్, యు శ్రీనివాసులు, ఎస్.కె.నాగూరు, ఎస్‌కె బాషా, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

భవన నిర్మాణ కార్మికులకు జిల్లా భవన నిర్మాణ కార్మిక కార్యదర్శి అల్లాడి గోపాల్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక యూనియన్ రోడ్ షాదీ మందిర్‌లో భవన నిర్మాణం సిఐటియు కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మన రంగంలో సమస్యలను మనమే పరిష్కరించుకోనే దిశగా ప్రతి ఒక్కరం సిద్ధంగా ఉండాలన్నారు. అందరి ఐక్యతతో కార్మికులకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. అందరూ కలిసి ఉన్నప్పుడే మన సమస్యలను పరిష్కరించుకోగలమని ప్రతి కార్మికుడు మన సమస్యల పరిష్కారానికి చేసే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణి వీడేంతవరకు ఉద్యమాలు చేసి మనకు వచ్చే ప్రతి అవకాశాన్ని సాధించుకుందామన్నారు. కార్మికుల్లో తలెత్తే సమస్యలను ఉదయగిరి భవన నిర్మాణ కమిటీ సభ్యులే బాధ్యత తీసుకొని ప్రతి కార్మికునికి అందాల్సిన బీమాలు తదితర వాటిని అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి ఫర్థిన్ బాషా, మండల అధ్యక్షులు షేర్ ఉస్మాల్ అలీ, ప్రధాన కార్యదర్శి బొజ్జా శ్రీనివాసులు, గౌరవఅధ్యక్షులు ఎం.సుబ్బులు, కోశాధికారి ఉదయగిరి భీమయ్య, ఉపాధ్యక్షులు షేక్ బాజి, మండ్ల రమణయ్య, కార్యనిర్వాహకులు యు.వెంకటేష్ తిరుపతయ్య, కడప ఎం.శ్రీను, జి.మురళీ, షేక్. రసూల్, వి.నారాయణ, షేక్ షబ్బీర్, షేక్ మస్తాన్, షేక్. సందాని, జి. శ్రీనివాసులు, షేక్, అహ్మదాబాషా, పి.నాగరాజు, కె.కొండయ్య తదితర కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అల్లాడి గోపాల్

వంశీరెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కోవూరు

జన్మనిచ్చిన తల్లిదండ్రులను పుట్టిన ఊరును మరిచిపోకుండా అమెరికాలో ఉంటూ సొంత ఊరి రుణం తీర్చుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమైన వంశీధర్ రెడ్డిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కొనియాడారు. ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామంలో మాత పరమేశ్వరీదేవి ఆలయం చుట్టూ తన సొంత నిధులతో నాలుగు లక్షలు వేచించి ప్రహరీ గోడ నిర్మాణం చేసిన వంశీధర్ రెడ్డిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ ఇనమడుగు గ్రామంలో దేవాలయాలు రక్తదాన శిబిరాలు మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్న వంశీధర్ రెడ్డి సేవలో అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి వ్యక్తి వల్ల గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత కుమార్‌రెడ్డి, సెంట్రల్ రైల్వే డిఆర్ యుయుసి మెంబర్ మారంరెడ్డి రామకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్ఎంఆర్, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపిపి పార్వతి, సచివాలయాలు కన్వీనర్ కవరగిరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలో సరదాగా సముద్రానికి ఈతకి వెళ్లిన వ్యక్తి గల్లంతయ్యాడు. వివరాల మేరకు.. బోగోలు హరిజనవాడకు చెందిన కిషన్ అలియాస్ చంటి ఒంగోలు ప్రయివేట్ కళాశాలలో బీటెక్ ఫస్టియర్ చదువుతున్నారు. ఆదివారం కావడంతో ఫ్రెండ్స్‌తో సరదాగా తాటిచెట్లపాలెం సముద్రపు తీరంలో ఈతకు వెళ్లి తిరిగి రాలేదనే సమాచారం తెలుసుకున్న బోగోలు బిట్రగుంట ఇన్‌ఛార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి తమ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

వెనుకబడిన ప్రాంతానికి చెందిన ఎల్‌సి రమణారెడ్డి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో పోటీచేస్తున్నారని ఆయన గెలుపునకు ఎపిటిఎఫ్, బిటిఎ నాయకులు ఎమ్‌డి ఖాజా, జ్యోతి శ్రీనివాసులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎస్ నాయకులు రామకృష్ణ, పిఆర్‌టియు నాయకులు ఓబులురెడ్డి ఎపిటిఎఫ్ నాయకులు షబ్బీర్, మాధవ రాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాసేవలో డిఎస్ఆర్ ట్రస్ట్ ముందంజ

ప్రజాశక్తి-అల్లూరు

ప్రజాసేవలో దేవిరెడ్డి శారదా చారిటబుల్ ట్రస్ట్ ముందంజలో ఉందని ట్రస్ట్ నిర్వాహకులు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నార్త్ మోపూరు సమీపంలోని ఇందుపూరు, పురిణి క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న డిఎస్ఆర్ ట్రస్ట్‌లో ఘనంగా 6వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి మండల ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ విస్తృత సేవలు అందిస్తున్నారని వివరించారు. పేద ప్రజలకు సేవ చేయడమే మా ట్రస్ట్ లక్ష్యమని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఎంతో మందికి ఉచిత శిక్షణ ఇచ్చి యువతకు ఉపాధి కల్పించమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అలాగే హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు విరివిగా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ ఇందుపూరు అనిల్ కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార్జి రామచంద్ర రావు, అనంతరాజు బాలకృష్ణంరాజు, కోడూరు సాధక్‌కుమార్‌రెడ్డి, కొప్పు శ్రీనివాసులు, ఎరటపల్లి శేఖర్‌రెడ్డి, డాక్టర్లు అభిషై, జెట్టి రమేష్, నరేంద్ర తదితరులున్నారు.


రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



ఒంటరి మహిళలకు బియ్యం అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి బలిజ, కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ గౌరవాధ్యక్షులు సూరిశెట్టి గోపికిషన్ దాతృత్వంతో ఆదివారం 10మంది ఒంటరి మహిళలకు ఒక్కో బస్తా బియ్యం చొప్పున వితరణంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షులు తోట వెంకటశేషయ్య మాట్లాడుతూ చిన్నతనంలోనే ఆదరణ కరువై, ఒంటరి మహిళలుగా మారి, రెక్కల కష్టంతో తమ పిల్లలను చదివించుకుంటున్న 10మందికి బియ్యం బస్తాలను అందజేసిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. 1 నుండి 10వ తరగతులు చదువుకుంటున్న ఒంటరి మహిళల పిల్లలు 6మందికి ఒక్కొక్కరికీ రూ.2వేలు చొప్పున ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు అళహరి నాగేశ్వరరావు, నాగిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసులు, నున్నా సచ్చిదానందం, జి.కిష్టయ్య, యాదాల హరిబాబు, తోట బాబురావు, మామిడాల మధు పాల్గొన్నారు.